విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 6, మార్చి 2024

నేడు చలో ఉంతకల్లు

▸ పాఠశాల స్థలంలో జగనన్న ఇళ్ల పట్టాలివ్వడం తగదు
▸ విద్యార్థి యువజన సంఘాల నాయకులు

మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: ఉంతకల్లు పాఠశాల స్థలం పరిరక్షణకై ఈనెల 6 తేదీన చలో ఉంతకల్లు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఏపీఎన్జీవో భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, ఏఐఎస్ ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి ఆంజినేయులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు అనీల్, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్‌లు మాట్లా డుతూ బొమ్మనహాల్ మండలం ఉంతకల్ గ్రామంలో 2017లో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 33/2లో గల 2.90 ఎకరాలలో అదనపు గదుల నిర్మాణం కోసం మంజూరు చేసిందని తెలిపారు.

అయితే 2022లో నాడు నేడు కింద 9 అదనపు గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి, మౌలిక వసతులు రూ.1.93 కోట్ల డబ్బులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. అదే స్థలంలో వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటు కోసం ఎకర స్థలంలో 35 మంది గ్రామస్తులకు పట్టాలను మంజూరు చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇన్ని రోజులు ఉంతకల్లు పాఠశాల స్థలం ఆక్ర మించి నట్టు 35 మంది లబ్ధిదారులకు ఆ స్థలాన్ని కేటాయించినట్లు ఎమ్మెల్యే గాని, ఉంతకల్లు గ్రామ వాస్తవ్య లైన మెట్టుగోవింద రెడ్డి ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితా లతో ఆడుకోవడం తగదన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు, ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాట్లను నిలిపివేయాలని కోరారు.

ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల హాస్టల్ ఫీజును తగ్గించాలి

▸ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
▸ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేత

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధికారులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ ఫీజును తగ్గించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య కుల్లయ్య స్వామి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల రెండు నాలుగు ఆరు సెమిస్టర్ సంబంధించి ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి హాస్టల్ ప్రారంభమైందని, ఏప్రిల్ చివరి వారానికల్లా సెమిస్టర్ పరీక్షలు ముగుస్తాయన్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ చివరి వారా నికి మూడు నెలలు గడుస్తోందన్నారు. కాగా ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నది పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థు లేనని, ఈ సెమిస్టర్‌కి సంబంధించి వసతి గృహం ఫీజును పదివేల రూపాయలు చెల్లించాలని విద్యార్థులకు తెలియజేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ సెమిస్టర్ హాస్టల్ వసతి గృహం ఫీజును తగ్గించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. హాస్టల్‌లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఉదయం విద్యార్థులకు పెడుతున్న టిఫిన్, అన్నం సరిగా ఉడకక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ప్రిన్సిపాల్ స్పందించి తక్షణమే రేపటి నుంచి హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. హాస్టల్ విద్యార్థుల ఫీజును కూడా తగ్గిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్లు నరసింహ యాదవ్, వంశీ, నగర కార్యదర్శి ఉమామహేష్, నాయకులు హరికృష్ణ, ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా

విశాలాంధ్ర-రాప్తాడు: మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా తెలిపారు. జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా హంపాపురం, బుక్కచెర్ల గ్రామాల్లో ప్రారంభించిన కేంద్రాలను మంగళవారం జెడ్పీ సీఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ గ్రామీణస్థాయిలో మహిళా ఆర్థిక సాధికారతకు ఊతమిస్తుందన్నారు. అమూల్ సంస్థకు పాలుపోయడం వల్ల పాడి రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సి.నరసింహారెడ్డి, పశు వైద్యాధికారి యు.సోమేశ్వరి, రూట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గవిసిద్ధేశ్వర ఆలయం సందర్శన

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: సిద్ధాపురం గ్రామ సమీపాన కొండలో అతిపురాతన శ్రీ గవిసిద్ధేశ్వర దేవాలయాన్ని మంగళవారం డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన శివరాత్రిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పోలీస స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట సీఐ ప్రసాద్‌బాబు, ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే జగనన్నే సీఎం కావాలి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రస్తుత వైసీపీ పాలనలో అందుతున్న పథకాలు మరోసారి కొనసాగాలంటే జగన్ మరోసారి సీఎం అయితేనే కొనసాగుతాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు ఇళ్లపట్టాల పంపిణీతో పాటు ఆత్మకూరు సీపీఎం కాలనిలో భగత్ సింగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ, చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో నూతన సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతుల మీదుగా 625 మంది మహిళలకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సాయాన్ని మీరు గుర్తు పెట్టుకుని, జగన్ ఉన్నన్ని రోజులూ మహిళల కళ్లల్లో కన్నీళ్లు రాకుండా చూసుకుంటారన్నారు. ఇంత భరోసా కల్పిస్తున్న నాయకుడిని మళ్లీ ఆశీర్వదించాలి. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాన్నారు. గత ఎన్నికల్లో రాప్తాడులో 25 వేల ఓట్ల మెజార్టీతో మీ బిడ్డ తోపుదుర్తి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించారని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పొరబాటున చంద్రబాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని... ప్రభుత్వ సొమ్మును జగనన్న పేదలకు పంచితే, చంద్రబాబు వస్తే మాత్రం బడా బాబులకు పంచుతాడని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను తిట్టడం కోసమే చంద్రబాబు.. వచ్చినట్టుంది

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి...

విశాలాంధ్ర-రాప్తాడు: చంద్రబాబు ఎమ్మెల్యేలను తిట్టడం కోసమే జిల్లాకు వచ్చినట్టుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ఆర్‌బి గెస్ట్‌హౌస్‌లో మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాబుకు వయసు పెరిగినా బుద్ధి పెరగలేదని.. చివరి ఎన్నికలు కాబట్టి దింపుడు కళ్లెం ఆశలు పెట్టుకున్నా డన్నారు. తెలుగుదేశం పార్టీకి జిల్లాల్లో నాయకత్వం లేకపోగా అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఉందన్నారు. రాప్తాడులో సభ పెడతామని ప్రకటించి మళ్లీ పెనుకొండకు మార్చడానికి కారణాలేంటో చెప్పాలన్నారు. నీ ఖజానాను నింపుకొని నువ్వు బిచాణ ఎత్తివెస్తావన్నారు. నీ పార్టీ నాయకులకు సిగ్గు ఉంటే నేను విసిరిన ఛాలెంజ్‌కు సిద్ధపడాలన్నారు. నీకు ముఖ్యమంత్రి స్థాయి ఉంటే గత ప్రభుత్వ దోపిడీ లెక్కలు బయటికి తీద్దామా అని సవాల్ విసిరారు. కియా మోటార్స్ వచ్చింది.,, మోడీ కృషి వల్ల తప్ప చంద్రబాబు గొప్పతనం ఏమీ లేదన్నారు. నేటి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామని.. 8వ తేదీన మంత్రి రోజా, ఉష శ్రీ చరణ్ ప్రచారానికి వస్తారన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులదే కీలకపాత్ర ...

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు, ఏఈఆర్‌ఓలది కీలక పాత్ర అని రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వసంతబాబు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏఈఆర్వోలు, సెక్టోరియల్ ఆఫీసర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎక్కడ ఏమి జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వల్నరబిలిటి, క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే నివేదిక పంపాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాలన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి సమస్యలు తలెత్తిన స్పీకింగ్ ఆర్డర్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటశివారెడ్డి, సిఐ మునిస్వామి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కొత్త పంథా

- మాజీ మంత్రి పరిటాల సునీత

టీడీపీ నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్న లక్ష్యంతో పార్టీ కొత్త పంథాను ఎంచుకుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. "బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారంటీ" "బాబు సూపర్-6" పథకాల ప్రచారం, "బాబుతో నేను" లాంటి విభిన్న కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. బాబుతోనే నేను అనే కార్యక్రమంలో ఒక క్యూఆర్ కోడ్ స్కానర్‌తో కూడిన ప్రచార పత్రం ఉంటుందని.. దానిని ఇంటిం టికీ తీసుకెళ్లి.. ప్రతి ఒక్కరి మొబైల్‌లో స్కాన్ చేయాలన్నారు. దీని ద్వారా చంద్ర బాబు పాల్గొనే ప్రతి కార్యక్రమం వారికి చేరుతుందని.. పార్టీ కార్యక్రమాలు ఎప్పటి కప్పుడు అప్‌డేట్ ఉంటుందని తెలిపారు.

9న ఛలో విజయవాడ మహాగర్జన

అంబేద్కర్ విగ్ర హం వద్ద మహాగర్జన పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర-పామిడి: వికలాంగుల సమస్యలపై వీహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 9న చేపడుతున్న ఛలో విజయవాడ వికలాంగుల మహాగర్జనకు ఉమ్మడిని జిల్లాలోని వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని రాయలసీమ అధ్యక్షురాలు ఎమ్మార్పీఎస్ సునీత పిలుపునిచ్చారు. పామిడి పట్టణంలో ఎద్దులపల్లి సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం పామిడి వికలాంగుల ఆధ్వర్యంలో మహాగర్జన పోస్టర్ విడుదల చేశారు. ఓవైపు ఆర్థికంగా, మరో వైపు వివక్షతో వికలాంగులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, వికలాంగుల ఫించన్‌ను రూ.6వేలుకు పెంచాలని, రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ 10వ వార్డులో మంగళవారం విద్యుత్ షాక్‌తో అనిత(35) అనే మహిళ మృతి చెందింది. కుట్టు మిషన్ మోటర్ యంత్రం వైరు తాకడంతో షాక్ కు గురైన మహిళ గట్టిగా అరిచి కింద పడిపోవడంతో వెంటనే పక్కింటి వారు గమనించి ఆటోలో ఉరవ కొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల సంస్థ: అనంతపూర్ విభాగము

షార్టు టెండర్ ప్రకటన

Tender Notice No: 01/EE/RIC/ATP/2023-24 Dt. 05.03.2024

అనంతపూర్ జిల్లా యందు 40.00 లక్షల అంచనా విలువగల MPLADS(గ్రాంట్స్) క్రింద మంజూరు అయిన 1 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేది07.03. 2024 టెండర్ స్వీకరణకు చివరి తేది 11.03.2024 మ.3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యలయ పనివేళయందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీర్

ఉరవకొండలో తాగునీటి ఎద్దడిని తక్షణమే నివారించండి ...

- కలెక్టర్‌కు ఎమ్మెల్యే కేశవ్ లేఖ

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మంగళ వారం లేఖ రాశారు. పది రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా అవుతున్నదని, రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువ నీటిని పంపుచేసి నిమ్మగల్లో వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకులోకి నీటిని నింపి ప్రజలకు సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

ప్రాంగణ నియామకాల్లో పివికెకె పాలిటెక్నికల్ విద్యార్థుల ఎంపిక

ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ : పీవీకేకే పాలిటెక్నిక్ కళాశాలలో గేబ్రియల్, హిటాచి కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 32 మంది ఈసిఈ, ఈఈఈ మెకానికల్ విద్యార్థులు పిన్సిపాల్ డా.జి.యస్.యస్ వైభవ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు టెక్నికల్ ఇంజనీర్లుగా నియామక పత్రాలను అందుకున్నారన్నారు. ఏడాది రూ.2.16 లక్షల వార్షిక వేతనం, హెూసూరులో విధులు నిర్వహించనున్నారు. ఎంపికైన అభ్యర్థులను శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణకిషోర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ బి.జయచంద్ర, ఈ.యన్. రోజా, జి.వెంకటేషులు, కె.జయలక్ష్మీ అభినందించారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించిన వారికే మా ఓటు ..

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్,: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని చెప్పిన వారికి ఉపాధ్యాయులు ఓట్లు వేస్తామని యూటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు తెలిపారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఓట్‌ఫర్ ఓపీఎస్ మన ఓటు మన భవిష్యత్తు పుస్తకాలను ఎంఈఓలు వీరన్న, మల్లికార్జునల చేత ఆవిష్కరించారు. గోవిందరాజులు మాట్లాడుతూ గతంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట మార్చారని ఈ ఎన్నికల్లో ఎవరైతే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇస్తారో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వారికి మద్దతు ఇస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి 11 పీఆర్సీ అరియర్స్‌ను చెల్లించాలని, పీఎఫ్ సరెండర్ లీవులు చెల్లించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు, సీర్పేలు అమరేష్, ఇస్మాయిల్, మంజప్ప పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం ..

- డీఎంహెచ్‌ఓ ఈ.బి.దేవి ..

విశాలాంధ్ర-రాప్తాడు: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా చిన్నారులకు పోలి యో చుక్కలు వేయాలని డీఎంహెచ్‌ఓ ఈ.బి. దేవి తెలిపారు. మంగళవారం కక్కలపల్లి కాలనీ చిన్మయనగర్ ప్రాంతాల్లో మిగిలిపోయిన చిన్నారులకు వేస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఖచ్చితంగా చుక్కలు వేయించాలన్నారు. రాప్తాడు మండలంలో చిన్నారులకు నూరు శాతం పల్స్ పోలియో పూర్తి చేయడంపై వైద్యులను అభినందించారు. డాక్టర్ శివకృష్ణ, సూపర్వైజర్లు, ఏఎన్ ఎంలు, అంగనవాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు..

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని వేళ్లమద్ది గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు నీలకంఠ(25) మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

టీడీపీ అసంతృప్తులను బుజ్జగించే ముమ్మర యత్నాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: తెలుగుదేశం పార్టీలో అసంతృప్తులను బుజ్జగించే యత్నాలకు ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆయన ఎర్రంపల్లిలో నివాసం ఉంటున్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి ని కలుసుకుని మద్దతు కోరారు. పార్టీ అధినేత చంద్రబాబు తనకు టికెట్ ఇచ్చారని పెద్ద మనసుతో తనను ఆశీర్వదించి విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే హనుమంత రాయ చౌదరి పార్టీ అధినేత చంద్రబాబు తోనే తేల్చుకుంటానని తనకు టికెట్ ఎందుకు నిరాకరించారో తెలుసుకొని తర్వాత చెప్తానని అనడంతో సురేంద్ర బాబు వెనుదిరిగారు. సెట్టూరులో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రూపు తగాదాలు లేకుండా పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామ్మోహన్ చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికా ర్జున తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కుందుర్పి మండలంలో మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థిని కలుసుకొని సంఘీభావం ప్రకటించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు బుధవారం నియోజక వర్గంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి కార్యక్రమానికి తరలిరావాలని సురేంద్రబాబు పిలుపునిచ్చారు.

ఇంటింటికీ మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని నాగలాపురం గ్రామంలో మంగళవారం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఇంటింటికీ మెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులందరికీ లబ్ధి చేకూర్చిన వైఎస్‌ఆర్ పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ బోజరాజునాయక్, మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్లతిమ్మారెడ్డి, జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఓబుళాపురం సర్పంచ్ మల్లికార్జున, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాగలాపురం గన్నిగౌడ, తిమ్మలాపురం బసవరాజు, నాగలాపురం ఆంజిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతినిరుపేదలకు పట్టా

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో అర్హులైన నిరుపేదలకు అసైన్ భూమి పట్టా పంపిణీ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మంగళవారం పాల్గొని పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న సామాన్యులందరికీ ఆ భూమిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి యజమాన్య హక్కు కల్పిస్తుందని అన్నారు. భూములు సాగు చేసుకుని జీవనోపాధి మెరుగుపరుచుకోవాలన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు అసైన్డ్ భూమి ఇచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, ఎంపీపీ పద్మా చంద్ర శేఖర్‌రెడ్డి వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ చిక్కన్న, కో ఆప్షన్ నెంబర్ బాబు ఉపసర్పంచ్ తిమ్మప్ప నాయకులు పయ్యావుల సత్తన్న పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 6, మార్చి 2024

ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది నేనే..

- పరిటాల శ్రీరామ్...

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసేది నేనే అని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. మంగళవారం బాబు సూపర్ సిక్స్ అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేసేది కూడా నేనేనని తెలిపారు. తొలుత రావుల చెరువు గ్రామంలో పరిటాల శ్రీరామ్‌కు పూలు, గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఎవరో మాట్లాడే గాలి మాటలు పట్టించుకోవద్దని తెలిపారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని, డబుల్ రోడ్డు వేయించాలని మరికొన్ని సమస్యలు శ్రీరామ్ దృష్టికి గ్రామస్తులు తెచ్చారు. తాను ఎమ్మెల్యే ఆయన పిదప తప్పక పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. నన్ను ఒక నాయకునిగా చూడవద్దని మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా భావించి ఆశీస్సులు అందజేయాలని కోరారు. ధర్మవరంలో ఎలాంటి గందరగోళానికి తావులేదని, కచ్చితంగా ఈసారి టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, మాజీ ఎంపీపీ కొనుటూరు వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, ఎక్స్ జెడ్పీటీసీ మేకల రామాంజనేయులు, చెన్నారెడ్డి, భాస్కరచౌదరి, అశ్వత్థ నాయు డు, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ముత్యాలప్ప నాయుడు, పాలెం వెంకటేశు, బిల్వంపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హింస లేని సమాజాన్ని నిర్మిద్దాం..

- శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్...

సమావేశంలో మాట్లాడుతున్న శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్

విశాలాంధ్ర-ధర్మవరం: హింస లేని సమాజం కోసం సమానత్వం కోసం మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు కృషి చేస్తాయని శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను అందరూ తెలుసుకోవాలని తెలిపారు. మహిళలు బాలికల సమస్యల పరిష్కారం కావాలి అంటే ఐక్యంగా పోరాడక తప్పదని పిలుపునిచ్చారు. మహిళలు, చిన్న పిల్లలపై ఇటీవల కాలంలో లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు అధికమయ్యాయని వాటిని ప్రభుత్వాలు తక్షణమే అరికట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. తొలుత మద్యమును ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని, యూట్యూబ్‌లో నీలి చిత్రాలను నియంత్రించాలని, చదువుకున్న యువతకు ఉపాధి కల్పించాలని, విద్యావ్యవస్థలు ప్రైవేటీకరణ కాషాయీకరణ చేయరాదని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటీయూ మండలాధ్యక్షుడు ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అనిల్, పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, పాల్గొన్నారు.

రోగులకు అరుదైన చికిత్సలు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తామని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. మంగళవారం కేశవనగర్‌లోని గుద్దిటి సోమదాస్ నిలయంలో (వైట్ హౌస్) సమావేశాన్ని నిర్వహించారు. పోలా ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలోని 8వ వార్డులో 200 మంది వృద్ధులు పెన్షన్ పొందుతున్నారని, వారిలో మొదటి గ్రూపులో గల 25 మందిని బీపీ షుగర్ థైరాయిడ్ సమస్యలతో బాధపడువారు లేదా బీపీ షుగర్, హిమోగ్లోబిన్ లోపంతో బాధ పడేవారు గ్రూపుగా చేసి 15వ తేదీలోపు వారి కోసం ఒకరోజు రక్త పరీక్షల క్యాంపును నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ క్యాంపును నిర్వహిస్తా మని తెలిపారు. క్యాంపులో 25 మందికి మోకాలు పట్టలు, హిమోగ్లోబిన్ తినక ముందు, తిన్న తర్వాత రక్త పరీక్షలు, కిడ్నీ సమస్యలు తెలుసుకోవడానికి సీరం క్రియాటినైన్, పెయిన్ కిల్లర్ క్రీము ఇస్తామన్నారు. అరటిపండు, మజ్జిగ గుగ్గిల్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో గుద్దుటి సోమదాసు, డాక్టర్ సత్య నిర్ధారన్ పాల్గొన్నారు.

పట్టాలు దాటుతుండగా యాచకుడు రైలు ఢీకొని మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం రైల్వే స్టేషన్ లో మంగళవారం ఇరుపక్కల గల రైలు పట్టాలను దాటుతుండగా 35 సంవత్సరాలు వయసు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడని జీఆర్పీ-ఎస్ఐ గోపికుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా ప్లాట్ఫారంలో ఉన్న ప్రయాణికులకు నమస్కారం పెడుతూ నవ్వుతూ ఉండేవాడని, భిక్షాటన చేసి బతుకుతుండేవాడని తెలిపారు. ఈ వ్యక్తి ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదని, మంగళవారం రైలు పట్టాల దగ్గర ఉండడంతో, అదే సమయంలో ఓ రైలు రావడంతో పట్టాలు అటువైపు లేదా ఇటువైపు పోవాలో అర్థం కాని స్థితిలో రైలు కింద పడి మృతి చెందాడని తెలిపారు. కొనఊపిరితో ఉన్న అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించగా అప్పటికే వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. తదుపరి జీఆర్పీ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రతి ఒక్కరికీ కంటి వెలుగులు..

- 10వ తేదీ ధర్మవరంలో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం

- రోటరీ క్లబ్ అధ్యక్షుడు బి.జయసింహ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు బి. జయసింహ, కార్యదర్శి డి.నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా తెలిపారు. పట్టణంలోని సాంస్కృతిక మండలిలో రోటరీ క్లబ్బు శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు రోటరీ క్లబ్ తరఫున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ లేదా ఓటర్ కార్డు, రెండు జిరాక్స్ కాపీలు, ఫోటోలు మూడు, ఫోన్ నెంబర్తో గల చిరునామాతో రావాలని తెలిపారు. ఆపరేషనుకు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్‌తో పాటు ఉచితంగా అద్దాలు కూడా ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ శిబిరం రోటరీ క్లబ్- శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ-అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు ఎం.నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్ళు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజనేయులు యశోద, అశోక్‌కుమార్, మనవ రాలు మోక్షజ్ఞ వ్యవహరిస్తున్నారని తెలిపారు.

తాగునీటి కోసం.. రోడ్డెక్కిన మహిళలు

- తాగునీటి సమస్య పరిష్కరించేంత వరకు పోరాటాలను ఆపం..
- స్పందించకుంటే మున్సిపాలిటీని ముట్టడిస్తాం..
- ధర్మవరం 27వ వార్డు మహిళలు

విశాలాంధ్ర-ధర్మవరం: వేసవి కాలం ప్రారంభం అయినప్పటినుండి ఇప్పటివరకు నెలరోజుల పాటు మాకు తాగునీరు రావడంలేదని, అరకొరగా ఉచిత తాగునీటిని ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారని, పూర్తి దశలో ఎందుకు తరలించడం లేదని నిరసిస్తూ 27వ వార్డు రోడ్డు వద్ద పదుల సంఖ్యలో మహిళలు రోడ్డున బిందెలతో నిరసన తెలిపారు. దాదాపు మూడు గంటల పాటు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మాకు నెల రోజులుగా తాగునీరు అరకొరగా వస్తున్నాయని పూర్తి దశలో రావటం లేదని సంబంధిత సిబ్బందికి అధికారులకు తెలిపినా కూడా మాకు న్యాయం చేయలేకపోతున్నారని వారు వాపోయారు. అసలే ఎండాకాలం తాగునీరు అవసరం ఎంతో ఉందని, పట్టీ పట్టనట్లు అధికారులు ఉండడం దారుణమని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం వల్లే తాము ఈరోజు రోడ్డు ఎక్కే పరిస్థితులు వచ్చాయని తెలిపారు. తాగునీరు కొనుగోలు చేసేందుకు మా దగ్గర డబ్బులు లేవని, మున్సిపాలిటీ వారికి తాగునీరు ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఉచిత నీటిని ట్రాక్టర్ ద్వారా సగం మందికే పంపిణీ చేస్తున్నారని మిగిలిన సగం మంది నీటి లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్య పరిష్కరించకపోతే మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు.

ఉచిత విద్యకు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం ఆర్టీఈ 121 సీలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఉచిత విద్య కోసం ఆన్‌లైన్‌లో ప్రవేశాలను దరఖాస్తు చేసుకోవచ్చునని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఉచిత విద్య అవకాశం ఈ నెల 4వ తేదీ నుండి ఇవ్వడం జరిగిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఆర్పీల ద్వారా వారి క్లస్టర్ పరిధిలోని గ్రామ/ వార్డులలోని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించినట్లు చెప్పారు. అనాథ పిల్లలకు, హెచ్ఐవి ప్రభావితులకు ఐదు శాతం సీట్లు, షెడ్యూల్ కులాల వారికి 10 శాతం, షెడ్యూల్ తెగల వారికి నాలుగు శాతం, బలహీన వర్గాలకు అండ్ మైనార్టీలకు 6 శాతం సీటు ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు

కీచక అధ్యాపకుడిపై చర్యలు తీసుకోండి..

- ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విశాలాంధ్ర-పుట్టపర్తి: కీచక అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లజోడు పవన్, సహాయ కార్యదర్శి అరుణ్, ఉపాధ్యక్షులు మహేంద్రలు అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టరు అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకుదారులు వేయాల్సిన పట్టణానికి చెందిన ఓ కళాశాల అధ్యాపకుడే విద్యార్థిలను లైంగికంగా వేధించడం దారుణం అన్నారు. సత్యసాయి బాబా మదయాడిన ప్రాంతంలో అఘాయిత్యాలు జరగడం బాధాకరం అన్నారు. తక్షణమే కేసును సుమోటోగా తీసుకొని అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాలను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్, జగదీష్, కిరణ్ పాల్గొన్నారు.

వైసీపీలోకి భారీగా చేరికలు

వైసీపీ పార్టీలో చేరిన నాయకులతో ఉషశ్రీచరణ్

విశాలాంధ్ర-పరిగి: మండల పరిధిలోని ఊటకూరు, బీచ్ గాని పల్లి, గణపతి పల్లి, పైడేటి తదితర గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన 500 కుటుంబాలు మంగళవారం పెనుగొండ పట్టణంలోని బీరప్ప స్వామి కళ్యాణ మండపంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుగొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవీ ఉషశ్రీ చరణ్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి మాట్లాడుతూ టిడిపి పార్టీ అంటేనే మహిళ మోసపూరిత పార్టీ అని, మహిళలకు విలువ ఇవ్వని పార్టీ అని అన్నారు. అప్పట్లో మహిళలకు బంగారు రుణం, పసుపు కుంకుమల పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోగా మరలా సూపర్ సిక్స్ పేరుతో కొత్త పంథాను తెలుగుదేశం పార్టీ ఎన్నుకుందని, ఆ ప్రలోభాలకులోనై తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు.

కొత్తచెరువు ఇంచార్జ్ కార్యదర్శిగా సురేందర్ రెడ్డి..

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా సురేందర్‌రెడ్డి, మంగళవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న గోపాల్ ,మెడికల్ లీవ్‌పై వెళ్లడంతో మైల్ సముద్రం పంచాయతీ కార్యదర్శిని ఇక్కడ ఇంచార్జ్ కార్యదర్శిగా నియమించారు ఆయన మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని గుట్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సరస్వతి పూజ, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల నాగార్జుడు అధ్యక్షతన కమిటీ చైర్మన్ నజీర్, ఎల్ఐసి మేనేజర్ గుణశేఖర్, డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎల్ఐసి ఏజెంట్ వెంకటేష్, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఎల్ఐసి వెంకటేష్ 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అట్ట, పెన్నులు, కంపాక్స్ స్టిక్ పెన్స్ వితరణ చేశారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి..

- ఎంపీడీవో ఏం.జి.ప్రవీణ్ కుమార్

రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర-గోరంట్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ప్రజల నుండి వస్తున్న దరఖాస్తులను వెంటనే నమోదుచేసి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎంజి ప్రవీణ్‌కుమార్ కోరారు. గోరంట్ల మండలం మల సముద్రం గ్రామ పంచాయతీ, సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ఏవైనా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు.

మృతుడి కుటుంబానికి పల్లె రఘునాథరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-నల్లమాడ : మండలంలోని ఎన్.ఎనుములవారిపల్లికి చెందిన బోయ మల్లప్ప మరణ వార్త తెలుసుకొని మంగళవారం మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన దయాలసిస్ తో బాధపడుతున్న పెద్ద తిరుపాలప్పాను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అతనికి చికిత్స అందిస్తున్న డాక్టర్‌కు ఫోన్‌చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా సహాయం అందిస్తా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విలేకరులకు ఎన్నికలపై అవగాహన

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వివిధ పత్రికల్లో, ఛానల్ పనిచేస్తున్న విలేకరులకు ఎలక్షన్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ సన్నీ వంశీ కృష్ణ తెలిపారు. నేటి ఉదయం 10 గంటలకు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సదస్సులో ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

బైక్ ర్యాలీకి తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర- అగళి : మడకశిరలో మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి మండలం నుంచి టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మడకశిర తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సునీల్ కుమార్‌ను అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా పార్టీ కార్యక్రమాలు చేయని వారికి పార్టీ టికెట్ కేటాయించడం పట్ల గుండుమల తిప్పేస్వామి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా గుండుమల తిప్పేస్వామి పిలుపుమేరకు మడకశిరలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్‌టీఆర్ విగ్రహానికి పార్టీ అభ్యర్థిని మార్చాలని వినతిపత్రం వచ్చారు. మండలం నుంచి జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్‌స్వామి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

మంత్రి ఉషశ్రీ ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పంచాయతీ 15వ వార్డులో కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ గడపగడపకు వెళ్లి ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న, అభివృద్ధి ప్రదాతను ఓట్లు వేసి ఫ్యాన్ గుర్తుకు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రతిగడపకు వైసీపీ స్టిక్కర్లు వేస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, ప్రతినిధిగా పెనుకొండలో పోటీ చేస్తున్న తనను దీవించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూఖ్ ఖాన్, వైస్ చైర్మన్ సునీల్. కౌన్సిలర్ల సుధాకర్‌రెడ్డి, తయుబ్, యాసిన్, రామాంజనేయులు, కన్వీనర్ నరసింహ, వైశాలి జయశంకర్‌రెడ్డి, కొండల రాయుడు, గణేష్ పాల్గొన్నారు.

చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బుక్కపట్నం చెరువులో నాగులకణం వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. సోమవారం మహిళ చెరువులో పడడంతో మంగళవారం మృతదేహం బయటకు తేలింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలి వయసు 45 సంవత్సరాలు ఉంటుందని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజా రమేష్ తెలిపారు.

డీజల్ ఆదాచేసిన ఆర్టీసీ డ్రైవర్లకు అభినందన

- డిపో మేనేజర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపో జిల్లాలో మంచి గుర్తింపు పొందింది. ప్రతినెలా అత్యధిక డీజిల్ ఆదా చేసిన వారిని డిపో మేనేజర్ సత్యనారాయణ అభినందిస్తూ ప్రోత్సహిస్తూ ఉన్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి నెలలో అత్యధిక డీజిల్ ఆదాచేసిన డ్రైవర్లు వి.ఆంజనేయులు, ఎం.నారాయణ, వైవి. రాముడు లను డిపో మేనేజర్ సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి డ్రైవర్లను మిగిలిన డ్రైవర్లు స్ఫూర్తిగా తీసుకొని డిపో ఆదాయానికి సహకరించాల్సిన అవసరం, బాధ్యత ఎంతో ఉందని తెలిపారు. ప్రయాణికులకు సురక్షిత ప్రయాణంతో పాటు, గౌరవ మర్యాదలతో పలకరించడం ఆర్టీసీ ఉద్యోగుల మొదటి ప్రధాన కర్తవ్యం అని తెలియజేశారు. ఇందులో వి.ఆంజనేయులు డ్రైవర్-134.79 డీజిల్ లీటర్లు ఆదా చేశారని, ఎం.నారాయణ-115 లీటర్లు, వైవి.రాముడు 83 లీటర్లు ఆదా చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ధర్మవరం డిపోకు చెందిన పలువురు డ్రైవర్లు ఇప్పటికే మంచి గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. డిపోలో పనిచేసే డ్రైవర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని కేఎంపిఎల్ తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆశా వర్కర్లకు భోజనం ప్యాకెట్లు పంపిణీ..

- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు ఐదు సంవత్సరాల లోపు ఉన్నవారికి పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం విజయవంతంగా జరుగు తున్నది. ఇందులో భాగంగా చివరి రోజు మూడవ రోజున పల్స్ పోలియో చుక్కలను ఇంటింటా ఆశా వర్కర్లు అంగన్వాడీలు తిరుగుతూ చిన్నారులకు చుక్కలను వేస్తున్నారు. వీరికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 300 మందికి భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం ఏర్పాటు చేసేందుకు వైద్య విభాగం చేస్తున్న సేవలు అనన్యమైనవని తెలిపారు. ఇందులో ఆశా కార్య కర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు సేవాభావంతో విధుల రూపంలో చేయడం మరపురానిదని తెలిపారు. మానవతా సంస్థ ద్వారా మా వంతుగా ఈ భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేయడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు చంద్రశేఖర్, సభ్యులు అన్నా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 6, మార్చి 2024

మహా శివరాత్రి ఉత్సవాలకు తిమ్మమ్మ మర్రిమాను వద్ద సర్వం సిద్ధం

తిమ్మమాంబ, బాల వీరయ్య విగ్రహాలు

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిమ్మమాంబ సన్నిధిలో మార్చి 7వ తేదీ గురువారం నుండి శనివారం వరకు మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. 7వ తేదీ గురువారం మాంబ రథోత్సవం, 8వ తేదీ శుక్రవారం మహాశివ రాత్రి జాగరణ, 9వ తేదీ మొక్కు బడులు పూజలు కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కావడంతో మహా శివరాత్రి జాగరణ మహోత్సవా లకు ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల రాష్ట్రాల నుంచి సైతం అనేకమంది భక్తులు జాగరణ మహోత్సవ సందర్భంగా ఇక్కడికి విచ్చేస్తారని తెలిపారు. తిమ్మమాంబ, బాలవీరయ్యలను శివరాత్రి సందర్భంగా దర్శించుకుంటారని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహా శివరాత్రి జాగరణ మహోత్సవం :

గూటిబైలులో వెలసిన శ్రీ తిమ్మమాంబ మహాశివరాత్రి జాగరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గిన్నిస్ బుక్‌లో స్థానం పొందిన శ్రీ తిమ్మమాంబ,బాల వీరయ్య మహాశివరాత్రి జాగరణ మహోత్సవం కార్యక్రమాలు మార్చి 7 వ తేదీ గురు వారం రాత్రి 8 గంటలకు రథోత్సవం ప్రారంభం 8 వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి జాగరణ, రాత్రి 9 గంటల నుండి శ్రీ తిమ్మమాంబ సంపూర్ణ జీవిత చరిత్ర బుర్రకథ శ్రీ రమణప్ప నాయుడు మంగ దిన్నెపల్లి బృందం వారిచే చరిత్ర బుర్రకథ రూపంలో వివరించడం జరుగుతుందన్నారు. చెప్పబడును .9వ తేదీ శనివారం మొక్కుబడులు పూజలు రాత్రి 9 గంటల నుండి శ్రీ తిమ్మమాంబ జీవిత చరిత్ర బుర్రకథ చెప్పబడునని ఈ మూడు రోజులపాటు వచ్చే భక్తులు శ్రీ తిమ్మమాంబ బాల వీరయ్య కు పూజలు చేస్తూ తిమ్మమాంబ,బాల వీరయ్య సతీసహగమనం ఘాట్ ను సందర్శిస్తూ ఏడు ఎకరాలలో విస్తీర్ణంగా తిమ్మమ్మ మర్రిమాను మహా వృక్షంగా వెలసి ఉన్న మర్రి చెట్టును సందర్శించడం ఆ తరువాత అమ్మవారు నివాసమున్న అక్కడే ఉన్న శ్రీ తిమ్మమాంబ కాపురం చేసిన గంగరాజు కోట నందు స్థాపించిన విగ్రహాలను దర్శించుకొని అక్కడే ఈ విగ్రహాలను 2006 సంవత్సరంలో ప్రతిష్టించే సమయంలో వెలసిన మర్రిచెట్టును దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఓబులేసుని గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి , శ్రీశివ క్షేత్రం, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోవచ్చన్నారు. తిమ్మమ్మ మర్రిమాను సమీపంలో శివ ప్రాజెక్ట్ దర్శించుకోవచ్చని అటవీ ప్రాంతంలో నిర్మించిన శివ ప్రాజెక్ట్ పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుందని పర్యాటకులు పలువురు పేర్కొంటున్నారు. తిమ్మమాంబ ఉత్సవాలను పురస్కరించుకొని అక్కడ ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తాదులకు ఎంతో ఉత్సాహనిస్తాయన్నారు.

పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించాలి

మానసిక వైద్య నిపుణుడు విశ్వనాథ్ రెడ్డి..

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని ఏ విధంగా అధిగ మించాలి అనే అంశంపై మంగళవారం ఉరవ కొండ మండలం రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు ప్రభుత్వ మానసిక వైద్య నిపు ణుడు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో రాత్రిపూట ఎక్కువ సమయం చదవ రాదని తొందరగా చదువు ముగించి ప్రశాంతంగా నిద్రపోవా లని సూచించారు. సంవత్సరం అంతా బాగా చదవాలని కేవలం పరీక్షల సమయంలో చదవడం వల్ల ప్రయోజనం లేదని తెలిపారు. విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. మంచి పోషకారం భుజించాలని వత్తిడి కి గురికాకూడదని, ఒత్తిడికి గురైతే మానసికంగా అనారోగ్యం పాలవుతారని చెప్పారు. పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన తొందర పాటు నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఏదైనా మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, సమస్య ముదిరే వరకు ఉండరాదని సూచించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ పావనితో కలసి (ప్రశాంతమైన నిద్ర-ఆరోగ్యంపై ప్రభావం)అనే అంశంపై అవగాహన కల్పించారు. నిద్రలేమి వల్ల కోపం, చికాకు, ఆకలి తగ్గడం చివరకు ఆత్మహత్యలకు వంటి సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రతిరోజు 6 నుండి8 గంటలు బాగా నిద్రపోవాలని, టీలు, కాఫీలు, మద్యపానం, ధూమపానం, టీవీలు చూడడం సెల్ ఫోన్ చూడడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, పాఠశాల హెచ్ఎం షకీలా బాను పాల్గొన్నారు.

యాడికిలో కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పర్యటన..

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీ, కోన రోడ్డులో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, యాడికి మండల వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులతో కలసి పర్యటించారు. హర్షవర్ధన్ రెడ్డి కాలనీ ప్రజల సమస్యలు తెలుసు కుంటూ ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాల అమలును వివరించారు. వచ్చే ఎన్నికలలో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆఫీస్ దగ్గర యువ నాయ కుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల వైసిపి నాయకులు హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్ కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, వార్డ్ సభ్యులు గుంత తిరుపతి, మేకల రామచంద్ర, గజ్జి బాల పెద్దయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఫటాను ఫరూక్, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఎస్సీసెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, జేసీయస్ ఇంచార్జ్ శివ ప్రసాద్,చిట్టెం రెడ్డి బాల రెడ్డి,కాయపాటి ప్రసాద్, గుర్రాల కంబగిరి, రాముడు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై పోరాటానికి సిద్ధం

స్టీల్ ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు బీఎం నాదల్

విశాలాంధ్ర-రాయదుర్గం : స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకి పోరాటానికి సిద్ధంగా ఉండాలని స్టీల్ ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు బీఎం నాదల్ పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలో ఏపీ ఎన్జీవో భవనంలో ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పిడిఎస్‌యు, మహిళా సమాఖ్య, ఆల్ మెగా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ సాధన కోసమై తాము ఎల్లప్పుడూ మద్దతు ఇస్తామని నాదల్‌కి తెలిపారు. వెనకబడిన అనంతపురం జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అనేక మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు వారి మేనిఫెస్టోలో స్టీల్ ప్లాంట్, కుద్రేముక్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో స్టీల్ ప్లాంట్ సాధనకై ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. తాము ఏ రాజకీయ నాయకులకు మద్దతు కాదని నిరుద్యోగ యువకుల పట్ల నిరంతరం పోరాటమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవర్ధన్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉంటూ ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

వడ్డెరలు, కార్పెంటర్ల అభివృద్ధి కోసం టీడీపీ కృషి...

టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర, కార్పెంటర్ల సంక్షేమ, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉరవకొండలో వడ్డెర్ల, కార్పెంటర్లతో వేర్వేరుగా ఆయన ఆత్మీయ సమావే శాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదు సంవ త్సరాల కాలంలో వడ్డెర్లు, కార్పెంటర్లు ఎన్నో ఇబ్బందులకి గురయ్యా రని రానున్న ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గం లో పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పేర్కొన్నారు. మండలంలోని దేవగిరి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అప్పారావు ద్విచక్రవాహనం నుండి కింద పడడంతో మంగళవారం కాలవ భరత్ దేవగిరి గ్రామంలో ఉన్న అప్పారావును పరామ ర్శించారు. ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులను రోడ్డు పాలు చేశారని చంద్రబాబు అధికారంలోకి వస్తే పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి నట్టేట ముంచారని చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రం బాగుపడు తుందన్నారు. కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ఉ పాధ్యక్షులు కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, నాయకులు ముల్లంగి నారాయణస్వామి, క్లసర్ కన్వీనర్ ధనుంజయ, అధికార ప్రతినిధి ఎస్సీ నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రచారం

విశాలాంధ్ర-కదిరి: పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీ అభ్యర్థి కంది కుంట యశోదదేవి అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వార్డు ఇంచార్జ్ రాఘవ, అహమ్మద్ అలీ, నాసిర్ అలీ, గంగాధర, రవి, రౌఫా, కలాం, నరసింహులు, రెడ్డి శేఖర, కాటం మనోజ్, బావ, శేఖర, గోపురం శీన,మన్సూర్, మహిళ నాయకులు పీట్లరమణమ్మ, గంగరత్నమ్మ, ఉమాదేవి, ప్రమిళమ్మ, జనసేన నాయకులు కిన్నెర మహేష్, ఈ.టీ.లోకు, రెడ్డి శేఖర పాల్గొన్నారు.

నేడు నిజం గెలవాలి ..

విశాలాంధ్ర-కనేకల్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలను నారా భువనేశ్వరి నిజం గెలవాలి అనే పేరుతో పరామర్శించేందుకు బుధవారం కనేకల్లు మండలం గోపులాపురం గ్రామంలో పర్యటించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు వార్తతో మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబాన్ని బుధవారం సాయం త్రం 07:00 గంటలకు భువనేశ్వరి పరామర్శిస్తారని తెలిపారు.

గోరంట్లలో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య...

విశాలాంధ్ర, గోరంట్ల : ఆర్థిక సమస్యలతో ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గోరంట్ల పట్టణంలో చోటుచేసుకుంది, సిఐ సుబ్బ రాయుడు తెలిపిన వివరాల మేరకు పలకలపల్లి గ్రామానికి చెందిన రోషన్ కొంతకాలంగా గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో కార్పెంటర్ పని చేసుకుంటూ కాపురం ఉంటున్నాడు. అతను పని చేయడానికి మల్లాపల్లికి, పిల్లలు పాఠశాలకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో రోషన్ భార్య ఆయిషా మంగళవారం మధ్యాహ్నం ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయితే తను చావుకు ఎవరు కారణం కాదని, నా భర్త సంపాదన మాకు చాలడం లేదు... మా బంధువులలో నామోషీగా ఉంది ... అందుకే నేను చనిపోతున్నాను అని రాసిన ఉత్తరం మంచంపై పడి ఉంది, మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలానికి సిఐ సుబ్బరాయుడు ఏఎస్ఐ మద్దిలేటి హెడ్ కానిస్టేబుల్ రెడ్డి ప్రభావతి పోలీస్ సిబ్బంది పరిశీలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వేశ్వర రెడ్డికి మద్దతుగా ముస్లిం మైనార్టీలు ప్రచారం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో విశ్వేశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ మంగళ వారం ఉరవకొండ పట్టణంలో వైసీపీ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అలాగే ఉరవ కొండ ఎమ్మెల్యేగా విశ్వేశ్వర్ రెడ్డి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూడా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి పొందారని వారందరూ కూడా మరోసారి జగన్మోహన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, పామిడి సలీం, మీరం భాష, పామిడి జాకీర్, తన్వీర్, వన్నూరు సాహెబ్, జిలాన్ భాష, మైనుద్దీన్, శంషు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సొప్పలమ్మ జాతర..

విశాలాంధ్ర-నల్లమాడ : మండలంలోని నల్లశింగయ్యగారి పల్లిలో మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో గ్రామదేవత సొప్పలమ్మ బోనాలు, జాతర ఘనంగా నిర్వ హించారు. తొలుత గ్రామ దేవతకు భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమ లతో పూజలు నిర్వహించి జాతర నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామంతో పాటు అనేక మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

లోకేష్ శంఖారావాన్ని విజయవంతం చేద్దాం ...

కార్యకర్తలకు టీడీపీ అభ్యర్థి సవితమ్మ పిలుపు

విశాలాంధ్ర-పెనుకొండ : యువనేత టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారాలోకేష్ ఈనెల 7 వతేదీన గురువారం సాయంత్రం 3 గంటలకు శంఖారావం సభకు పెనుకొండకు వస్తున్నారని, ఆయన సభను కూడా విజయవంతం చేద్దామని ఆ పార్టీ అభ్యర్థి సవితమ్మ టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు రా కదలిరా చివరి బహిరంగ సభను విజయ వంతం చేసినందుకు టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. నారా లోకేష్ సభకు కూడా ప్రభంజనంలా తరలి రావాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని బూడిద గడ్డ వీధికి చెందిన వెంకటరమణ అనే రైతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కుటుంబ పెద్దను కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి ఆర్థిక సహాయంగా రూ.10 వేలు సహాయం చేస్తూ వారి పిల్లల చదువులకు సహాయం చేస్తామని మనో ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజన్న, మైనార్టీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షు బావ ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, జానకిరామ్ పాల్గొన్నారు.

త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ ఎం.గౌతమి

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ గౌతమి

విశాలాంధ్ర అనంతపురం వైద్యం.. సాధారణ ఎన్నికలు - 2024 నేపథ్యంలో గుంతకల్లు మార్కెట్ యార్డులోని గోడౌన్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం గుంతకల్లు పట్టణంలోని మార్కెట్‌యార్డులో సాధారణ ఎన్నికలు-2024 నేప థ్యంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం గోడౌన్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం కమీషనింగ్ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మార్కెట్ యార్డు గోడౌన్‌లో అన్ని రకాల సౌకర్యాలు సకాలంలో కల్పించాలని, ఎలాంటి లీకేజీలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్ల పూర్తిపై అధికారులు ప్రత్యేకదృష్టి సారిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ శేషపణి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డిదే

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సొం తింటి కలను నెరవేరుస్తూ 31.19 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఉరవ కొండ మాజీ ఎమ్మెల్యే వై..విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సచివాలయం-1లో జగనన్న కాలనీల లబ్ధిదారులు 250 మందికి ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి అందజేశారు. లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పి స్తూ రిజిస్ట్రేషన్ కూడా చేస్తున్నారని ఇది దేశంలోని ఏ రాష్ట్రంలో లేదన్నారు. జగన్ మీకోసం 124 సార్లు బటన్ నొక్కాడు.. మీరు ఆయన కోసం 2 సార్లు ఈవీఎంలలో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో అమృతరాజు, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్ సర్పంచ్ లలి త, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ హుండీ ఆదాయం రూ.5.68 లక్షలు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి దుర్గ వీరభద్ర స్వాముల ఉండి లెక్కింపు ఎన్నడూ లేని విధంగా భారీ ఆదాయం వచ్చింది. మూడు నెలల్లో హుండీలోని రూ.5,68,870గా నిర్ధారించినట్టు ఈవో నరసింహమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం కమిటీ సభ్యుల అధ్యక్షతన లెక్కించారు. గర్భగుడి ఆవరణంలో పెద్ద హుండీని ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలకు కూడా ప్రత్యేక హుండీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆది నారాయణ బోర్లు అంజన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి స్పష్టం చేశారు. 'డ్రిప్పు పైపుల చోరీలో పోలీసుల తీరుపై రైతుల ఆగ్రహం' అనే శీర్షికన ఓ పత్రికలో ఈరోజు ప్రచురితమైన కథనంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. జరిగిన ఘటన వివరాలు మంగళవారం ఆయన వెల్లడించారు. నార్పల మండలం కర్నపుడిక గ్రామనికి చెందిన కుంకము జయసింహ అదే గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిన బోలోరోకు డ్రైవరుగా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి14న రాత్రి పుట్లూరు మండలం కడవకల్లు గ్రామ సమీపంలో బాడుగ నిమిత్తం కడవకల్లు గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తేటపుడు ఆ గ్రామ సమీపంలోని ఓ తోట దగ్గర ఆపి అక్కడ ఉన్న డ్రిప్ పైపు(లటారల్)ను బోలోరో వాహనంలోకి వేసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో అటుగా తోట దగ్గర నుండి వస్తున్న కడవకల్లు గ్రామానికి చెందిన రైతు చూసి విచారించడానికి ప్రయత్నించగా బోలోరో డ్రైవరు ఎటువంటి సమధానం చెప్పకుండా వాహనాన్ని స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు. ఈ విషయంలో రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పుట్లూరు పోలీసులు విచారణ చేసి సదురు వాహనం మరియు డ్రైవరు ను గుర్తించారు. బోలోరోను, డ్రైవరును స్టేషన్‌కు పిలిపించి పోలీసులు విచారించారు. ఆ విచారణలో ఎటువంటి నేరం చేయలేదని వెల్లడయ్యింది. అదేవిధంగా డ్రైవరు జయసింహపై ఏమైనా కేసులు ఉన్నాయా అని చెక్ చేశారు... ఎటువంటి కేసు నమోదు కాలేదు అని తెలియడంతో అతనిపై ముందస్తు నిఘా ఉంచడానికి 01.03.2024న పుట్లూరు ఎంఆర్‌ఓ వద్ద బైండోవర్ చేయించి బోలోరో వాహనాన్ని సదురు ఓనర్‌కు అప్పగించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ విషయంలో ఎవరి ఒత్తిడి లేదని, డబ్బులు ఎవరూ తీసుకోలేదని స్పష్టం చేశారు. సదరు వార్తలో ఎలాంటి నిజం లేదని, ఇలాంటి వార్తలు ప్రచురించేటప్పుడు ఖచ్చితమైన ఆధారాలు సేకరించాలని సూచించారు.